ప్రజాశక్తి
గురువారం 8 ఆగష్టు 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







గిద్దలూరు ఏరియా వైద్యశాలలో పరిశీలిస్తున్న కలెక్టర్

వైద్యసేవల్లో నిర్లక్ష్యం వద్దు..

8లో

చీరాలలో చేనేత పార్కును నిర్మిస్తాం..

- స్వర్ణయుగం మొదలైంది..
- చేనేతల కోసం సంక్షేమ పథకాలు అమలుచేస్తాం
- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత



మంత్రి సవితకు రాట్నంను అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, చేనేత నాయకులు

ప్రజాశక్తి-చీరాల, బాపట్ల జిల్లా

చీరాల ప్రాంత చేనేతల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేలా ఇక్కడ చేనేత పార్కు నిర్మిస్తామని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హామీ ఇచ్చారు. రాష్ట్రంలో చేనేతలకు స్వర్ణయుగం మొదలయ్యిందన్నారు. జాతీయ చేనేత దినోత్సవం బుధవారం చీరాల జాండ్రపేటలోని బట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. ముందుగా మంత్రి సవిత జ్యోతిని వెలిగించి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేనేత కార్మికులతో మాట్లాడారు. మంత్రి సవిత మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఉన్న సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేనేతలకు పెద్దపీట వేసిందని తెలిపారు. రాష్ట్రంలోని బీసీలు టిడిపికి వెన్నెముకలా ఉంటే, చేనేతలు కుటుంబ సభ్యులుగా ఉన్నారని అభివర్ణించారు. చీరాలలో చేనేత పార్కు ఏర్పాటు చేస్తామని, ఆన్ లైన్ మార్కెటింగ్ ప్రారంభిస్తామన్నారు. నేతన్నల కోసం నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. 365 రోజుల పాటు చేనేతలకు పని కల్పిస్తామని, వారు నేసిన వస్త్రాలకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. డిజైన్ల కోసం ప్రత్యేక శిక్షణలు ఇస్తామన్నారు. చేనేత వస్త్రాల మార్కెటింగ్ కొరకు రాష్ట్రస్థాయిలో టాటా కన్సల్టెన్సీని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మంగళగిరిలో ఏర్పాటుచేశారని వివరించారు. చేనేతలకు సంపూర్ణ న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు నాయుడు అంకితభావంతో పని చేస్తున్నారని మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆప్కో దోపిడీకి గురైందని, ప్రస్తుతం బకాయిలన్నీ తీర్చి నేతన్నలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

పోగులనే వస్త్రంగా మార్చిన కళాకారులకు స్వర్ణ యుగం వచ్చిందని మంత్రి తెలిపారు. గాంధీ స్ఫూర్తితో జనతా వస్త్రాలను పంపిణీ చేసిన ఎన్టీఆర్ చేనేతల అభివద్ధికి బాటలు వేశారన్నారు. అదే మార్గంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నడుస్తున్నారని వివరించారు.

చీరాల కుప్పడం పట్టు చీరలకు జియోట్యాగ్ వచ్చేలా కృషి చేస్తామని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కష్ణ ప్రసాద్ అన్నారు. ఇలాంటి కుప్పడం పట్టు చీరల్లో డిజైన్ అరుదైనదిగా ఆయన అభివర్ణించారు. చేనేత పార్కు చీరాలలో ఏర్పాటయ్యేలా పార్లమెంటులో చర్చిస్తామని, పార్కు 2లో

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

8లో



రాట్నంపై నూలు వడుకుతున్న మంత్రి సవిత

చీరాలలో చేనేత పార్కును నిర్మిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

సాధించేవరకు అందరం నడుం బిగించి సైనికుల్లా పోరాడుదామన్నారు. స్వదేశీ వస్త్రాలు ధరించాలని చేపట్టిన ఉద్యమాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేస్తూ, చేనేతల జాతీయ పండుగలా జరపడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

చేనేతల సమస్యలన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకుని వెళ్లి, ఏడాదిలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. పదో జాతీయ చేనేత దినోత్సవాన్ని చీరాలలో జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిలషించారన్నారు. వాతావరణం అనుకూలించక చీరాలకు సీఎం రాలేకపోయారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం ప్రథమ స్థానంలో ఉండగా, చేనేత రంగం రెండో స్థానంలో నిలిచిందన్నారు. అత్యధిక చేనేత ఉత్పత్తులు చీరాల నుంచే ఎగుమతులు అవుతున్నాయని వివరించారు. ఏడాదిలోగా చీరాలలోని చేనేతల సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు.

చతికిలపడిన చేనేత వృత్తిని తిరిగి అభివృద్ధి చేస్తామని చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో చేనేతలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అభివద్ధి వైపు ప్రభుత్వం నడుస్తుందన్నారు.

చేనేతల కష్టాలు తీర్చడానికి, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. చేనేత వత్తిపై అవగాహన ఉన్న ముఖ్యమంత్రి అధికారంలోకి రావడం ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, హ్యాండ్లూమ్స్ డైరెక్టర్ పావన మూర్తి, మాజీ మంత్రి పాలేటి రామారావు, మాజీ శాసనసభ్యులు బి.గరటయ్య, చీరాల నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ మద్దులూరి మహేంద్రనాథ్, చేనేత నాయకులు సిద్ది బుచ్చేశ్వరరావు, నాతాని ఉమామహేశ్వరరావు, సజ్జా హేమలత, బాపట్ల మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్‌రెడ్డి, పొగడదండ రవి, గొడుగుల గంగరాజు పాల్గొన్నారు. అనంతరం మంత్రి, పార్లమెంట్ సభ్యులను చేనేతలు గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి సవిత, కలెక్టర్, అధికారులు పరిశీలించారు. చేనేత కార్మికుల కుటుంబాలను మంత్రి సందర్శించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు

హోం మంత్రిని కలిసిన 'గోనా'

ప్రజాశక్తి-వెలిగండ్ల

టిడిపి కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ కోరారు. అమరావతిలో హోం మంత్రి వంగలపూడి అనిత బుధవారం కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిపారు. అక్రమ కేసులు ఎత్తి వేసి వారికి న్యాయం చేయాలని కోరారు. అందుకు హోం మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ప్రతాప్ తెలిపారు.

విద్య,వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి -కనిగిరి

విద్య,వైద్య, రంగాల అభివద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కంచర్లవారిపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారిలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఒ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ గంటా వెంకట సుబ్బారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివద్ధికి కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని ఆలోచించి తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నారు. గొప్పలకు పోయి కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిస్తూ అప్పుల పాలు కావద్దని సూచించారు. ఉపాధ్యాయుల కొరత ఉన్నచోట వాలంటీర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో ఆపరేషన్లు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కంచర్లవారిపల్లి హైస్కూల్లో సీబీఎస్‌ఈ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కషి చేస్తానని తెలిపారు. పాఠశాలను ప్లస్ టుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కనిగిరి ప్రాంతంలో పుట్టిన కోరమండల్ వైస్ ప్రెసిడెంట్ గంటా వెంకట సుబ్బారెడ్డి తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేయడం అభినంద ´నీయమన్నారు. కోరమండల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ గంట వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ కంపెనీ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలను తాను పుట్టిన ప్రాంతంలో చేపట్టడం సంతప్తినిస్తుందని అన్నారు. విద్యాభివద్ధి కి ఎల్లప్పుడు తమ సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కోరమండల్ వైస్ ప్రెసిడెంట్ గంటా వెంకటసుబ్బారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ కంపెనీ రీజనల్ బిజినెస్ హెడ్ కెఎస్‌కె.చక్రవర్తి, జోనల్ మేనేజర్ హరి, జోనల్ హెడ్ తిరుపతిరావు, డివిజనల్ మేనేజర్ వీరాంజనేయులు , అశ్విని కుమార్ ఒడ్డి, అరునాథర్ రెడ్డి, సిబ్బంది నరసింహారావు, గ్రామ సర్పంచి పోతు రమణారెడ్డి , మాజీ ఎంపీపీ లు పోతు కొండారెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచి రెడ్డి, బాలు, ఓబుల్ రెడ్డి, నాగిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, ఎంఒలు రామిరెడ్డి, శ్రీనివాస చారి, సంజీవ్, పాఠశాల హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి- కురిచేడు

మండలంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. కురిచేడులోని ఎన్‌ఎపి ఫిల్టర్ బెడ్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ల పనినీరు, గ్రామాలకు తాగునీటి సరఫరా గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో తాగు నీటి సమస్య తలత్తెకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులతో చర్చించారు. కురిచేడు పెద్ద చెరువును తాగునీటి చెరువుగా మారిస్తే మండలంలోని 15 పంచాయతీ పరిధిలోని 32 గ్రామాలకు తాగునీటి సమస్య తలెత్తదని, నిరంతరాయంగా నీరు సరఫరా చేయవచ్చని ఈ సందర్భంగా టిడిపి నాయకులు లక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. కురిచేడులో నీటి సరఫరా అధ్వానంగా ఉన్నదని, ఫిల్టర్‌బెడ్లు సక్రమంగా పనిచేయడం లేదని నాయకులు తెలిపారు. ప్రజలు పరిశుభ్రమైన నీరు సరఫరా కావడం లేదని పేర్కొన్నారు. దీంతో స్పందించిన గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ల సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు కడియాల లలిత సాగర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ షేక్ మర్దన్ అలీ, ఎఇ. బసవరాణి, టిడిపి నాయకులు మొఘల్ మస్తాన్ వలీ, కాట్రాజు నాగరాజు, డాక్టర్ షేక్ సునీల్, మేరువ పెద్దిరెడ్డి, కమతం నాగిరెడ్డి, కాంట్రాక్టర్ గుమ్మా గురవయ్య పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి రమావత్ తరుణ్ నాయక్ ట్రిపుల్ ఐటిలో సీటు సాధించాడు. 2023-24 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. ఒంగోలులోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీలో (ఐఐఐటి)లో సీటు సాధించాడు. ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన రమావత్ నాయక్‌ను పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్,వైస్ ప్రిన్సిపల్ మధు,ఉపాధ్యాయులు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె. అక్బర్, శ్రీను, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు అభినందించారు.

తల్లిపాలు అమృతంతో సమానం

ప్రజాశక్తి -కనిగిరి

తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్‌వాడీ సూపర్ వైజర్లు పార్వతి, మల్లేశ్వరి తెలిపారు. మండలపరిధిలోని లింగారెడ్డిపల్లి, చాకిరాల అంగన్‌వాడీ కేంద్రాల్లోతల్లిపాలు వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాలలో బిడ్డకు సరిపడి పోషకాలు, వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. .. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు సరస్వతి, ధనమ్మ, జ్యోతి, భాగ్యలక్ష్మి ,దీపిక, జ్యోతి,జరీనా, మాధవి,ఎఎన్‌ఎం శాంతమ్మ , హెచ్‌పి షేక్ నాగుల్ మీరా , ఆదిలక్ష్మి, సౌజన్య, వెంగమ్మ ,జ్యోతి ,ఆశ వర్కర్ పి. నాగమణి ,ఫీల్డ్ ఆఫీసర్ మాలకొండయ్య, డ్వాక్రా సభ్యులు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రు పాలు తాగించాలని ఆనికాలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, అంగన్‌వాడీ కార్యకర్త సహనాజ్ తెలిపారు. మండల పరిధిలోని ఆనికాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డ ఆరోగ్యంగా పెరిగేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లి పాలు తాగించడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అలేఖ్య, ఎఎన్‌ఎం ఆంతోనమ్మ, ఆశాజ్యోతి, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దర్శి : తల్లిపాలతో చిన్నారులకు ఎంతో కలుగుతుందని ఎఎన్‌ఎం షేక్ చిన్నమస్తానమ్మ తెలిపారు. రాజంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నరసమ్మ, చిన్నారులు, గర్భిణులుపాల్గొన్నారు.



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు

బ్యారెన్‌పై నుండి పడి..

వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

పొగాకు బ్యారన్‌పై నుండి కింద పడటంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని వెంకటరాజు పాలెంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. జి.బ్రహ్మయ్య అనే వ్యక్తి గ్రామంలోని పొగాకు బ్యారన్ ఎక్కి పనిచేస్తుండగా పట్టుతప్పి కింద పడిపోయాడు. దీంతో బ్రహ్మయ్యకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే మద్దిపాడు ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం బ్రహ్మయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయరెడ్డి

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్



తహశీల్దార్ ఆంజనేయరెడ్డి

గిద్దలూరు మండల తహశీల్దారుగా మంతు ఆంజనేయరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఛార్జి తహశీల్దార్ ముస్తాక్ నుంచి ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరువ అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈయన గతంలో మార్కాపురం రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పని చేసి ఉన్నారు. సెక్రటేరియట్ సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తూ బదిలీపై గిద్దలూరు తహశీల్దార్‌గా వచ్చారు. ఈయన 2005 నుంచి 2010 వరకు అర్థవీడు, బేస్తవారిపేట మండలాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ 2010లో గ్రూప్స్‌కి సెలెక్ట్ అయి రెవెన్యూ సర్వీస్‌కి బదిలీ అయ్యారు. నూతన తహశీల్దార్ ఆంజనేయరెడ్డిని డీటీలు ముస్తాక్, వెంకటయ్య, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే కందులను కలిసిన తహశీల్దార్

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్



ఎమ్మెల్యేని కలిసిన తహశీల్దార్

మార్కాపురం మండలం తహశీల్దారుగా నియమితులైన చిరంజీవి బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని రెవిన్యూ పరమైన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



తహశీల్దార్ సుజన్ కుమార్‌ను సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

తహశీల్దార్‌ను సన్మానించిన రేషన్ డీలర్లు

ప్రజాశక్తి-మద్దిపాడు

మండలంలోని రేషన్ డీలర్లు బుధవారం తహశీల్దార్ సుజన్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు కారుమూడి చింపిరియ్య ఆధ్వర్యంలో డీలర్లు తహశీల్దార్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

పట్టుపురుగుల కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - బేస్తవారిపేట



పట్టుపురుగుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండం గ్రామంలో పట్టుపురుగుల కేంద్రాలను జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పట్టుపురుగులు పెంపకం చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని సెరికల్చర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పట్టుపురుగుల పెంపకంతో రైతులు చాలా నష్టపోతున్నారని గతంలో ప్రభుత్వం కిలోకి రూ.50 అదనంగా ఇచ్చేవారని, ఇప్పుడు ఆ స్కీమును ఎత్తివేసారన్నారు. తిరిగి అదనంగా ఇచ్చే పథకాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, సెరికల్చర్ ఏడీ నారాయణరెడ్డి, ఎంపీడీవో టి.పార్వతి, డిప్యూటీ తహశీల్దార్ పర్వీన్, వ్యవసాయ అధికారి మెర్సీ, ఈఒఆర్‌డి రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రమేష్, విఆర్‌ఒ శివారెడ్డి, సచివాలయ సెరికల్చర్ అధికారి సరస్వతి, రైతులు పాల్గొన్నారు.

నర్సరీల తనిఖీ

గిద్దలూరు రూరల్: కలెక్టర్ తమిమ్ అన్సారియా బుధవారం కొమరోలు మండలం తాటిచెర్ల వద్ద గల నర్సరీలను తనిఖీ చేశారు. నర్సరీలో సాగుతున్న నారు, ఎరువుల యాజమాన్యం సస్యరక్షణ గురించి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు నాణ్యమైన నారు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఉద్యాన శాఖ అధికారి విష్ణుప్రియ పాల్గొన్నారు.

జోరుగా బెల్టు షాపులు

చెన్నిపాడులో ఎక్కడ చూసినా మందు అమ్మకాలు

ఇబ్బందులు పడుతున్న మహిళలు, విద్యార్థులు

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు మండలంలోని చెన్నిపాడులో బెల్ట్ షాపులు జోరుగా సాగుతున్నాయి. ఈ గ్రామంలో సుమారు 400 కుటుంబాలు నివసిస్తుండగా సుమారు 6 బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత పాఠశాల సమీపంలోనే 2 బెల్టు ఉన్నాయి. పాఠశాలకు వెళ్లే దారిలోనే మందుబాబులు మందు తాగుతూ ఉండటంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని మహిళలు వాపోతున్నారు. బెల్టు షాపులు తొలగించాలని గ్రామస్థులు ఎక్సైజ్ అధికారులకు, పోలీసు అధికారులకు విన్నవించుకున్నా పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు, మహిళలు విమర్శిస్తున్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో గత వారం రోజుల క్రితం అర్జీ ఇచ్చినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. జరుగుమల్లి మండలంలోని కామేపల్లి, మర్రిపూడి మండలంలోని జక్కరాజుపాలెం నుండి ఈ గ్రామానికి మందు సరఫరా చేస్తున్నారు. ఈ బెల్ట్ షాపులు ఇలాగే కొనసాగితే పొన్నలూరు పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తామని మహిళలు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్టు షాపులను తొలగించి న్యాయం చేయాలని మహిళలు, గ్రామస్థులు కోరుతున్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి శ్యాంబాబు

ప్రజాశక్తి-కొత్తపట్నం



విద్యార్థులతో భోజనం చేస్తున్న జడ్జి శ్యాంబాబు

చిన్నతనం నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శ్యాంబాబు అన్నారు. బుధవారం కొత్తపట్నం మండలంలోని మొటూమలలో కస్తూర్బా బాలికల కళాశాలను న్యాయమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, బాల్య వివాహాల నిర్మూలన గురించి అదేవిధంగా సమాజంలో వస్తున్న మార్పులు గురించి, సోషల్ మీడియా ప్రభావం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. కౌమార దశలో ఉన్న విద్యార్థి ఆరోగ్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎటువంటి సమస్యనైనా అధ్యాపకులు దృష్టికి, తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కళాశాలలో భోజనం స్వయంగా తిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పద్మావతి, తులసి కుమారి, కస్తూరిబా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొండపిలో పార్కింగ్ స్థలం లేక ఇక్కట్లు

రోడ్డు వెంట నిలుపుకుంటున్న వాహనదారులు

ప్రజాశక్తి-కొండపి



స్థలం లేకపోవడంతో రోడ్డు పక్కనే నిలిపిన వాహనాలు

కొండపిలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. వాహనదారులు తమ వాహనాలు నిలుపుకోవటానికి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొండపిలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో ఉదయం, సాయంత్రం సమయంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా కనపడుతోంది. అలాగే టంగుటూరు రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా స్థలము లేక దుకాణాలకు వెళ్లాలంటే రోడ్డుపై వాహనాలు నిలుపుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. పొదిలి రోడ్డులో ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ నుంచి ఎస్‌బిఐ బ్యాంకు వరకు రోడ్డుకు రెండు వైపుల వాహనదారులు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువవుతోంది. ఎన్టీఆర్ కూడలి నుంచి జెండా చెట్టు వరకు గతంలో టీడీపీ హయాంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోడవెంట ఉన్న దుకాణాలు తొలగించి పెద్ద వాహనాలు నిలుపుకొనేందుకు అవకాశం కల్పించారు. గత ప్రభుత్వంలో దుకాణాలు ఏర్పాటు చేసేందుకు కొంత నగదు తీసుకొని దుకాణాలు ఏర్పాటుకు సహకరించారని విమర్శలు ఉన్నాయి. వెంటనే కొండపిలో వాహనదారులకు, ఆటోలు నిలుపుకొనేందుకు స్థలము ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్య పట్ల అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

కొత్తపట్నం- ప్రజాశక్తి



మృతి చెందిన కోడూరు తాతయ్య

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తపట్నం మండలంలోని మడనూరు పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. స్వర్ణాంధ్ర పట్టపు పాలానికి చెందిన కోడూరు తాతయ్య (58) మంగళవారం చాపల వేటకు సముద్రంలోకి వెళ్లాడు. ప్రమాదవశాత్తు అదుపుతప్పి సముద్రంలో పడిపోయాడు. కాళ్ళకు చేపలు పట్టే వల చుట్టుకోవడంతో ఈదలేక చనిపోయాడు. సమాచారం అందుకున్న స్థానిక సహచర మత్స్యకారులు మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకొని వచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొత్తపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సాంబశివరావు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.



చెట్టుకు ఉరి వేసుకున్న కోటేంద్ర

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దదోర్నాల పట్టణంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణ శివారులోని జమ్మిదోర్నాలకు చెందిన వడ్డెలి కోటేంద్ర (35) బుధవారం ఆ గ్రామ సమీపంలోని పొలాల్లో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలతో పాటు పెరిగిన అప్పులతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసు కున్నారు. ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన నాగరాజ్

గుర్తు తెలియని వాహనం ఢీకొని

యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం ఎదురాళ్లపాడు కొత్త ఎస్సీ కాలనీ సమీపంలో 565 జాతీయ రహదారిపై జరిగింది. స్థానికుల కథనం మేరకు.. వద్దిమడుగు గ్రామానికి చెందిన భూదాల నాగరాజ్ మండల కేంద్రం కొనకనమిట్లకు వచ్చి సరుకులు తీసుకుని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెనుక నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో నాగరాజుకు తలకు బలమైన గాయం అయింది. సమాచారం అందుకున్న 108 వాహనం సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అనంతరం క్షతగాత్రుడిని వైద్యశాలకు ప్రభుత్వ తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించినట్లు బంధువులు తెలిపారు. ఎస్ఐ కె.మాధవరావు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుంటూరు ఛానల్ ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

◆ నల్లమడ రైతు సంఘం పిలుపు ◆ స్థల సేకరణ కోసం రూ.115కోట్లు విడుదల చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - పర్చూరు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్ పిలుపు నిచ్చారు. రైతులు అందరూ ఐక్యతగా ఉండి పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. 75ఏళ్ల నుండి పోరాటం చేస్తున్నా ఎవరూ కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కొల్లా వారి కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన నల్లమడ రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల నుండి రాజకీయ నాయకులకు విన్నపాలు, వినతి పత్రాలు ఇచ్చి విసుగు చెందినట్లు చెప్పారు. ఇక ఆ స్థాయి దాటిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు ఛానల్ పొడిగించడానికి అనేక సార్లు నిరాహారదీక్షలు చేసినట్లు వివరించారు. ఇప్పుడు ఉద్యమాన్ని ఉధృతం చేయడం తప్ప తమకు మరో మార్గం లేదన్నారు. గుంటూరు ఛానల్ పొడిగించడం వలన ప్రత్తిపాడు, కాకుమాను, పెదనందిపాడు, పర్చూరు మండలాల్లోని 50 గ్రామాలకు త్రాగు, సాగు నీరు పుష్కలంగా అందుతుందని తెలిపారు. ఛానల్ పొడిగించేందుకు స్థల సేకరణ కోసం ప్రభుత్వం వెంటనే రూ.115కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొల్లా రామన్, మానం విజేత, మహ్మద్ బాషా, కోటా హరిబాబు, ఒగ్గిశెట్టి నరసింహారావు, ఆడితి బ్రహ్మం, కాపు రవిచంద్ర, చౌదరి బాబు, గడ్డిపాటి శ్రీనివాసరావు, ఎం హరిబాబు, కె కృషి బాబు, కె విజయ్ కుమార్, వైఎ చౌదరి, ఎ వెంకటేశ్వర్లు, పర్చూరు ప్రాంత రైతులు పాల్గొన్నారు.



నల్లమడ రైతు సంఘం సభలో మాట్లాడుతున్న కొల్లా రాజమోహనరావు



మంత్రి సవితకు వినతి పత్రం అందజేస్తున్న హరిప్రసాదరావు

టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - పర్చూరు

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో జరిగిన సభలో వాణిజ్య విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పర్చూరు నియోజకవర్గానికి చెందిన మామిడిపాక హరి ప్రసాదరావు పాల్గొన్నారు. చేనేతకు మారుపేరు, చిన్న బొంబాయిగా పేరుందిన చీరాలలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని హ్యాండ్లూమ్ టెక్స్ టైల్ శాఖ మంత్రి సవితను కోరి వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.



తహశీల్దారును సత్కరిస్తున్న బొమ్మిడి రామకృష్ణ

తహశీల్దారును కలిసిన రామకృష్ణ

ప్రజాశక్తి - నిజాంపట్నం

నూతన తహసీల్దారుగా బుధవారం బాధ్యతలు చేపట్టిన షాకీర్ షాషాను టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజలకు సమర్థవంతంగా ప్రభుత్వ సేవలను అందించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. తహసీల్దారును కలిసిన వారిలో టీడీపీ నేతలు నాయుడు నరసింహమూర్తి, ఖాదర్ బాబు, యేమినేని రమేష్, ఇమ్రాన్ ఖాన్, బిక్షాలు, నరసింహారావు, టీడీపీ కార్యకర్తలు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న అప్పిరెడ్డి, మెరుగు నాగార్జున

కాంగ్రెస్ నేత గంటాకు మాతృవియోగం

ప్రజాశక్తి - బాపట్ల

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు మాతృమూర్తి గంటా కోటేశ్వరమ్మ (85) మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు. గత కొద్ది రోజులుగా ఆమె అస్వస్థతతో ఉన్నారు. 1999లో జరిగిన బాపట్ల మునిపల్ ప్రత్యక్ష ఎన్నికల్లో ఆమె చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేశారు. బుధవారం ఆమె మృతదేహాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో రాజ్యసభ సభ్యులు జెడి శీలం, ఎంఎల్‌సి లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి మెరుగు నాగార్జున, మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్, మాజీ శాసన సభ్యులు చీరాల గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు. ఆమె కుమారుడు గంటా అంజిబాబుకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లా వ్యాప్తంగా పెండింగులో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోంద్రు ఆంజనేయులు, టి కృష్ణమోహన్ బుధవారం డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది మే, జూన్‌లో తీవ్ర మైన ఎండలు, వడగల్పుల్లో వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనులు చేస్తే ఇంత వరకు బిల్లులు చెల్లించలేదని అన్నారు. జిల్లాలో సుమారు రూ.70కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఉపాధి హామీ పథకం వచ్చాక కూలీలకు గతంలో లేని విధంగా ఉపాధి హామీ కూలీలకు బిల్లులు ఆగిపోయాయని అన్నారు. ఉపాధి పనికి వెళ్ళిన కూలీల్లో అధిక శాతం నిరుపేదలు, ప్రస్తుతం జిల్లాలో రెండు నెలల నుండి కూలి డబ్బులు చెల్లించకపోవడంతో గ్రామాల్లో పనులు లేక, అధిక వర్షాలకు చాలా మంది కూలీలు ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన పెండింగు బిల్లులు చెల్లించే విధంగా కృషి చేయాలని అన్నారు. బిల్లులు చెల్లింపులో మరింత జాప్యం జరిగితే రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - పర్చూరు

విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కె ప్రశాంతి సూచించారు. స్థానిక ఇంకొల్లు రోడ్డులోని బిఎఆర్‌టిఎ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ అంశంపై బుధవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. ఏ విద్యార్థి కూడా మాదకద్రవ్యాలకు బానిస కావద్దని హితవు పలికారు. విద్యార్థి దశలో కాదు పెద్దయిన తర్వాత కూడా చెడు అలవాటుకు దూరంగా ఉండాలని చెప్పారు. ఉత్తమ పౌరులుగా మంచి సమ సమాజాన్ని నిర్మించాలని సూచించారు. మీ భవిష్యత్తు మీ చేతిలో ఉందని అన్నారు. కావున ఉన్నత లక్ష్యాలను ముందస్తు ప్రణాళికతో విద్య అభ్యశించి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ రమణి, కళాశాల ప్రిన్సిపల్ శేషు కుమారి, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రశాంతి

తపాలా సేవలను వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - బాపట్ల

తపాలా శాఖ అందించే వివిధ రకాల పొదుపు ఖాతాల్లో డబ్బు దాచుకొని అధిక రాబడి పొందాలని హెడ్ పోస్ట్ మాస్టర్ సత్యనారాయణ తపాలా శాఖా అందిస్తున్న పొదుపు ఖాతాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ తపాలా కార్యాలయ సిబ్బంది పట్టణంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ ఖాతాల్లో ఎలాంటి నష్ట భయం ఉండదన్నారు. ఆదాయపన్ను రాయితీ లభిస్తుందని అన్నారు. పూర్తి భద్రత కలిగిన తపాలా శాఖ పొదుపు ఖాతాల్లో పెట్టుబడులు పెట్టి, విస్తృత ప్రయోజనాలు పొందాలన్నారు. ఈ విధమైన సేవలు ప్రతిరోజు ఉత్తరాలు అందించే పోస్ట్ మ్యాన్ మీ ఇంటి వద్దే అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన తపాలా కార్యాలయం సిబ్బంది వివిధ రకాల పొదుపు ఖాతాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ప్ల కార్డులు చేత పట్టుకొని పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పోస్టల్ ఫోరం సభ్యుడు పిసి సాయిబాబు, అసిస్టెంట్ పోస్టు మాస్టర్లు జిలాని, సుజాత, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ సిబ్బంది

నేడు చెరుకూరులో మాన్యం భూముల కౌలు వేలం

ప్రజాశక్తి - పర్చూరు

నేడు చెరుకూరులోని శ్రీ త్రివిక్రమ, శ్రీ ఆగస్తేశ్వర స్వామి వార్ల దేవస్థానం ప్రాంగణంలో 65ఎకరాల దేవుడి మాన్యం భూముల సాగు కౌలు వేలం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాటలో పాల్గొన దలచిన రైతులు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. భూముల వేలం పాటల అనంతరం దేవస్థానం హుండి లెక్కింపు అధికారుల సమక్షంలో జరుగుతుందని తెలిపారు.



రవీంద్రుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

దేశ సమైక్యతను చాటిన ఠాగూర్

ప్రజాశక్తి - బాపట్ల

దేశ సమైక్యతను పెంపొందించే జనగణ మన జాతీయ గీతాన్ని అందించిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ చిరస్మరణీయులని శ్రీ భావపురి విద్యా సంస్థల ప్రిన్సిపల్ ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ 83వ వర్థంతి సందర్భంగా భావపురి విద్యా సంస్థల ప్రాంగణంలో ఠాగూర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతి సమైక్యత, సమగ్రతకు జనగణమన జాతీయ గీతంతో తరతరాలకు తరగని సమైక్య భావాన్ని చాటిచెప్పిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. కార్యక్రమంలో గోన ప్రభాకరరావు, మరకతవల్లి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డీలర్లు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజా పంపిణీ వ్యవస్థలో గతంలో విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టి రేషన్ డీలర్లకు అనుగుణంగా చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రేషన్ డీలర్ల యూనియన్ జిల్లా నాయకుడు దివి లీల మాధవరావు నాయకత్వంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ప్రస్తుత వాహనం కోసం పనులు మానుకుని ఎదురు చేసే పరిస్థితి ఉందని అన్నారు. పాత పద్దతిలో నెలలో 15రోజులు రేషన్ దుకాణాలు నిర్దిష్ట సమయాల్లో తెరిచి ఉంచడం వల్ల లబ్దిదారులకు అనువైన సమయంలో సరుకులు తీసుకునే వీలు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెరుకూరు వెంకటేశ్వరరావు, గుంటూరు వెంకటేశ్వర్లు, ఎన్ నాగరాజు, ఎ సురేష్, కె అంకమ్మ, లక్ష్మీనారాయణ, సుధాకర్, సుబ్బయ్య, జి దుర్గ పాల్గొన్నారు.

ఘనంగా బీపీ మండల్ జయంతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బీసీలకు రిజర్వేషన్లు కల్పించి సమాజంలో తలఎత్తుకునేలా చేసిన ఘనత బీపీ మండల్‌కు దక్కుతుందని బీసీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం బీపీ మండల్ జయంతిని యర్రగొండపాలెంలో ఘనంగా నిర్వహించారు. మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ అని అన్నారు. 1979-80లో బీసీ మండల్ చైర్మన్‌గా బీసీల అభివృద్ధికి అప్పటి కేంద్ర ప్రభుత్వానికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఒక సిఫార్సును మాత్రమే అమలు చేసిందన్నారు. అది కూడా 1990లో అమలు చేశారన్నారు. నేడు బీసీలకు 27 శాతం రిజర్వేషన్ రావడం ఆయన పుణ్యమేనన్నారు. కుల జనగణన జరిగితే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్టపోతుల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, నియోజవర్గ అధికార ప్రతినిధి ముటుకూరు వెంకటేశ్వర్లు, మండలం అధ్యక్షులు పండ్ల బ్రహ్మయ్య, బంగ్లా సుబ్బయ్య, ఉపాధ్యక్షులు గోపిదేశ రాజు, నాయకులకు పోకూరి వెంకటేశ్వర్లు, నక్క యేగేశ్వరరావు పాల్గొన్నారు.

బాలికలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పట్టణంలో బుధవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఆర్డీటీ డైరెక్టర్ నిరంజన్, రీజనల్ డైరెక్టర్ నాగరాజు క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. గెలుపొందిన విజేతలకు మెడల్స్. సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, వంశీ, గోపాల్, వేమయ్య, రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

సిఐలను కలిసిన సాగర్

ప్రజాశక్తి-ఒంగోలు



తాలూకా సిఐ అజయ్‌కుమార్‌తో సాగర్

ఒంగోలు తాలూకా సిఐ అజయ్‌కుమార్, వన్ టౌన్ సిఐ నాగరాజును హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి.సాగర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు.

తల్లి పాలతో వ్యాధి నిరోధక శక్తి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తల్లి పాలతో పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని హెల్త్ సూపర్‌వైజర్ పిసిహెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వైకొత్తపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త జి.మల్లేశ్వరి, వైద్య సిబ్బంది హృదయ రంజన్, వీరమ్మ, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల్లోని ఎస్సీ కాలనీ, అమ్మవారి శాల బజార్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్ వైజర్ అంజమ్మ మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకష్ణ నాయక్, ఉపాధ్యాయురాలు హసీనా, ఏఎన్ఎం పద్మ పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో..

పెద్దదోర్నాలలోని ఇందిరా నగర్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెట్ల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

అటవీయేతర ప్రాంతంలో చెట్ల పెంపక కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దబొమ్మలాపురంలో రైతులకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన శాఖాధికారి పి.ఆదిరెడ్డి రైతులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం ట్రీస్ ఔట్సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా ప్రోగ్రాం స్టేట్ అసోసియేట్ ప్రతాప్ నేతత్వంలో జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి జవహర్ లాల్ నాయక్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ లీలా నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం..

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల




దామచర్లను సత్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు తెలిపారు. బుధవారం దామచర్ల నివాసంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ ఆధ్వర్యంలో ఎంఎస్‌పిఎస్ నేతలు, మాదిగ పెద్దలు ఎమ్మెల్యేను కలసి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, ఆ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలుగుదేశం పార్టీ స్వాగతిస్తుందన్నారు. వర్గీకరణ విషయంలో మొదటి నుండి టిడిపి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుకూలంగా ఉన్నారన్నారు. గతంలో 2000 నుండి 2004 వరకు సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే ఎస్‌సి వర్గీకరణ జరిగిందన్నారు. మాదిగ, ఉప కులాలు వర్గీకరణ విషయంలో వెనకబడిపోయాయని, తప్పనిసరిగా సామాజిక న్యాయం అవసరమని, ఇందుకు టిడిపి కట్టుబడి ఉందన్నారు. 2024 ఎన్నికల్లో మాదిగలు అత్యధికంగా రాష్ట్రంలో టిడిపికి ఓట్లువేసి, ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దోహద పడ్డారని, వారికి పార్టీ తప్పనిసరిగా అండగా నిలబడుతుందన్నారు. మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ 30 సంవత్సరాల ఉద్యమం ప్రయాణంలో, అనేక ఒడిదుడుకులు, ఇబ్బందులు, కష్టాలు, నష్టాలు, బలిదానాలు అరెస్టులు, జైలు జీవితం, అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో అన్ని కష్టాలు వచ్చినా వాటిని మర్చిపోయామని, తమ బిడ్డల భవిష్యత్తు వర్గీకరణతోనే ముడి పడిందన్నారు. ఇందుకు తెలుగుదేశం పార్టీ చేసిన కృషితో వర్గీకరణ గతంలో సాధ్యపడిందని, ఇప్పుడు అండగా ఉన్న టిడిపికి, పధానంగా ఎమ్మెల్యే జనార్ధనరావుకి శుభాకాంక్షలు తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా అధికారుల పోస్టుల్లో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో సుజన్ మాదిగ తో పాటు, ఏబీఎం డిగ్రీ కాలేజ్ విశ్రాంత ప్రిన్సిపల్ సింగ్ మాస్టర్, కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్ మాగులూరి ప్రేమ్ కుమార్, ఏబీఎం జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ కొమ్మూరి రవి చంద్ర, ఏబీఎం డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు తేళ్ల ఇమ్మానుయేల్, ప్రముఖ న్యాయవాది సుందర్ సింగ్, రాయపాటి వినోద్, పసుమర్తి హగ్గయ్యరాజ్, పాటిబండ్ల రాజశేఖర్, ఏసోబు, అంగలకుర్తి ప్రసాద్, ఆనంద్ పాల్గొన్నారు.

భూమిని కాపాడాలని ధర్నా



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామ సర్పంచి ముక్కమళ్ల రమణారెడ్డి గ్రామ అవసరాలకు కోసం వదిలిన ప్రభుత్వ భూమినీ ఆక్రమించారని, ఆ భూమిని కాపాడాలని ఆ గ్రామానికి చెందిన పలువురు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన వారు మాట్లాడారు. సర్వే నెంబరు 71/1లో 10 ఎకరాల భూమి ఉందన్నారు. ఆ భూమిలో గొర్రెలను నిలబెట్టుకునే వారమన్నారు. కొందరు రైతులు పంటల నూర్పుడి కోపసం కల్లాలుగా వాడుకునే వారన్నారు. చిన్నారులు ఆ ప్రదేశంలో ఆటలు కూడా ఆడవారన్నారు. ఆ స్థలానికి గొర్రెల కాపరులదిగా పేరుందన్నారు. ఇదే స్థలంలో రస్తా కూడా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి ఆ స్థలంలోనికి ఎవ్వరినీ దిగనీయడం లేదన్నారు. సర్పంచి రమణారెడ్డితో పాటు బంధువులు ఈ ఆక్రమణల్లో ఉన్నారని ఆరోపించారు. తమపై కూడా దౌర్యన్యాలకు దిగే ప్రమాదం ఉందని, ఆ భూమిపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతిపత్రం అందించారు.

నగరంలో మార్పు తేవాలి : కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచన మేరకు నగరంలో మార్పు తేవడం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం జస్వంతరావు సూచించారు. నగరంలోని సచివాలయ శానిటేషన్ సెక్రటరీలతో బుధవారం ఆయన తన చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనులు, ఇంటి వ్యర్థాలు తొలగించుట, నీటి సరఫరా, వీధి దీపాలు వెలగకపోవడం లాంటి పనులను సచివాలయ ఉద్యోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామిరెడ్డి

ఐటిడిఎ-స్కూల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ అనుబంధ 'ఆధార్ సేవా కేంద్రం'ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు ఎం.చంద్రశఖరరెడ్డి అధ్యక్షతన స్థానిక జడ్‌పి బాలురుల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడారు. విద్యార్థులు తమతమ ఆధార్‌లో వచ్చిన సమస్యలు పరిష్కరించుకునేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఇతర కేంద్రాలకు వెళ్లాలంటే పాఠశాలకు సెలవు పెట్టాల్సి వచ్చేదన్నారు. పాఠశాలలోనే ఏర్పాటు చేయడంతో చదువుకు ఇబ్బంది ఉండదన్నారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి నాయకులు తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'జీవో 117ను రద్దు చేయాలి'

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రభుత్వ విద్యారంగానికి తీవ్ర ప్రమాదకంగా మారిన జీఓ 117ను రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒద్దుల వీరారెడ్డి ప్రభుత్వానికి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో వివాదంగా మారిన జిఓ 117పై ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయని గుర్తు చేశారు. ఇటీవల అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు జీవో 117ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వివాదస్పద జీవో రద్దు చేయకుండా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలనుకోవడం భావ్యం కాదన్నారు. తక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలలను మూసివేయాలనే ఆలోచన చేయడం తగదన్నారు. ఈ జీవో అమలుతో గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలే నేటి ప్రభుత్వం కూడా అవలంభించినట్లుగా ఉంటుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగం బలోపతానికి మేధావులతో చర్చించాలని సూచించారు.

వర్కింగ్ మహిళల పథకాల పెంపుపై 'మాగుంట' ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలురంగాలలో ఉద్యోగం శిక్షణలో పనిచేసే/వర్కింగ్ వ్యక్తులు వివరాలు, మహిళల పెంపుదలకు ప్రభుత్వ పథకాలపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు ఈ ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి, సుశ్రీ శోభ కరంద్లజీ సమాధానమిస్తూ ప్రతి ఏడాది కేంద్ర గణాంక, కార్యక్రమాల నిర్వహణ శాఖ ఉపాధి-నిరుద్యోగంపై సర్వే జరుపుతుందన్నారు. చివరి వార్షిక నివేదిక ప్రకారం దేశంలో 15 సంవత్సరాలు దాటిన పనిచేసే వ్యక్తుల శాతం ఆంధ్రప్రదేశ్‌లో 2017-18లో ఉన్న 57.2 శాతం, 2022-23 లో 58.6 శాతానికి పెరిగిందన్నారు. 2022-23 లో సిక్కింలో అత్యధికంగా 74.0 శాతం ఉండగా, హర్యానాలో అత్యల్పంగా 44.9 శాతం ఉందని తెలిపారు. దేశం, ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాలలో పనిచేసే మహిళల పెంపుదలకు పిఎం ముద్ర యోజన, స్టాండ్ అప్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా, ఉమెన్ ఇన్ సైన్, ఇంజినీరింగ్, ప్రమోటింగ్ ఆపర్చునిటీస్ ఫర్ విమెన్ ఇన్ రీసెర్చ్, పిఎం ఉపాధి కల్పన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన, మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన నేషనల్ అర్బన్ లైవ్లీ హూడ్స్ మిషన్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ సంస్థలు వంటి పథకాలు - కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పనిచేసే మహిళల ఉపాధి పెంపుకు మహిళా పారిశ్రామిక శిక్షణా సంస్థలు, జాతీయ వత్తి శిక్షణ సంస్థలు, ప్రాంతీయ వత్తి శిక్షణ సంస్థలు ద్వారా వారికి శిక్షణ ఇస్తున్నామన్నారు. పనిచేసే 4 కోట్ల యువతకు ఉపాధి, నైపుణ్యత తదితర అవకాశాల కల్పనకు 2024-25 బడ్జెట్‌లో కేంద్రం రూ. 2 లక్షల కోట్లు ప్రకటించిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని ఉట్ల స్తంభాల వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంతో గర్భిణులు సీమంతాలు చేశారు. ఈ సంధర్భంగా సీడీపీవో ఎం.పద్మావతి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మజ, హెల్త్ సూపర్ వైజర్ కోరికమ్మ, ఎంఎల్‌హెచ్‌పి శంకర్, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా వర్కర్ శిరీష, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

ఒంగోలు తహశీల్దార్ ఎన్.వాసు



తహశీల్దార్ వాసు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఒంగోలు తహశీల్దార్ ఎన్.వాసు తెలిపారు. ఒంగోలు తహశీల్దార్‌గా బాధ్యతలు చేప ట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమ స్యలు ఏవైనా ఉంటే ప్రజలు తనను నేరుగా కలిసి తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఈయన గతంలో వెలిగండ్ల తహశీల్దార్ పనిచేయగా.. ఎన్నికల సమయంలో జలదంకి తహశీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం అక్కడి నుంచి బదిలీపై ఒంగోలుకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తహశీల్దార్ వాసుకు డిటి అజయ్‌కుమార్‌రెడ్డి, ఆర్ఐ, విఆర్ఒలు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

త్రిపురాంతకం తహశీల్దార్‌గా శ్రీనివాస్



తహశీల్దార్ శ్రీనివాస్

త్రిపురాంతకం: మండల తహశీల్దార్‌గా జి.శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. ముందుగా ఆయనను రెవెన్యూ సిబ్బంది సత్కరించి.. స్వాగతం పలికారు.

ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా



బాపట్లలో అంగన్వాడీల ర్యాలీ



ముప్పవరంలో తల్లిపాల వారోత్సవాల దృశ్యం

ప్రజాశక్తి - బాపట్ల

తల్లిపాల ప్రాధాన్యతపై నిరంతర ప్రచారం జరగాలని సిడిపిఒ శివ పార్వతి అన్నారు. పట్టణంలోని 17వ వార్డు అక్బర్ పేట అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంఆ ఆమె మాట్లాడారు. మారుతున్న కాలమాన పరిస్థితుల దృష్ట్యా కొందరు తల్లులు బిడ్డలకు పోతపాలు పడుతున్నారని అన్నారు. ఇది బిడ్డల ఎదుగుదల, వ్యాధి నిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. అమృతం వంటి తల్లి ముర్రుపాలను బిడ్డకు పట్టించడంతో తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. బాలింతలు బిడ్డకు ఇచ్చే ముర్రుపాలలో శక్తిని ప్రతి తల్లికి తెలియజేయాలని అన్నారు. దీంతో తల్లి, బిడ్డలకు మధ్య అనుబంధం పెరుగుతుందని అన్నారు. పుట్టిన శిశువుకు ఆరు నెలల పాటు తల్లి పాలు అందించి ఆ తర్వాత అనుబంధ పౌష్టికాహారం ఇవ్వాలని అన్నారు. తొలుత తల్లిపాల వారోత్సవాల ముగింపు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏడు నెలల నుండి మూడేళ్ల బాల, బాలికలకు బాలామృతం, గర్భిణీలు, బాలింతలకు బియ్యం, కందిపప్పు అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శేషు కుమారి, అంగన్వాడీ కార్యకర్త హేమామాలిని, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

పంగులూరు : ముర్రుపాలు బిడ్డకు ఇచ్చే మొదటి టీకా అని, అవి బిడ్డ ఆరోగ్యానికి ఎంతో అవసరమని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివ చెన్నయ్య అన్నారు. మండలంలోని ముప్పవరంలోని సచివాలయంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు తాగించాలని చెప్పారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. ముర్రుపాలు అమృతంతో సమానమని అన్నారు. అవి బిడ్డకు వేసే మొదటి టీకాతో సమానం అని చెప్పారు. తల్లి మంచి ఆహారం తీసుకోవడం వలన బిడ్డకు సరిపడినన్ని పాలు ఏర్పడతాయని అన్నారు. ఇందుకోసం ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. తల్లి బిడ్డకు పాలు కూర్చొని ఇవ్వాలని చెప్పారు. పాలు ఇచ్చిన తరువాత భుజం మీద వేసుకొని తేన్పు వచ్చే వరకు బిడ్డ వీపు మీద నిమరాలని అన్నారు. తల్లి పడుకొని పాలు ఇవ్వరాదని చెప్పారు. అలా ఇస్తే కొన్నిసార్లు ప్రమాదకరమైన స్థాయికి బిడ్డ పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. కనీసం ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వాలని తరువాత అనుబంధ ఆహారం పెట్టవచ్చని అన్నారు. పాలు ఇచ్చేటప్పుడు తల్లి తన స్థనాలను శుభ్రంగా ఉంచుకొని ఇవ్వాలని చెప్పారు. గర్భవతులు, బాలింతలు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఐరన్ టాబ్లెట్లు మింగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. ఐసిడిఎస్ కోరిసపాడు ప్రాజెక్టు సిడిపిఒ కృష్ణకుమారి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు అవసరమైన పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందిస్తున్నామని అన్నారు. ఆ పౌష్టికాహారాన్ని తీసుకొని గర్భవతులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. పుట్టిన బిడ్డలను ఆరోగ్యవంతంగా పెంచాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ముప్పవరం సెక్టార్ సూపర్వైజర్ పద్మజ, సిహెచ్ఓ కె సుస్మిత, ఎఎన్ఎం ఎస్ శేషకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు టి ప్రసన్నకుమారి, కె సుధారాణి, ఐ శ్రీలక్ష్మి, బి శ్యామల, ఆశాలు గాంధీ, ఏసుమ్మ, తేజశ్రీ పాల్గొన్నారు.

ముండ్లమూరు : గర్భవతులు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేపించుకొని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మ ఇవ్వాలని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు తాగించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని డాక్టర్ జాస్మిన్ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భవతులు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిడ్డకు ప్రథమ టీకా తల్లిపాలని, తల్లిపాల వలన బిడ్డకు ఆరోగ్యం, పెరుగుదల, అభివృద్ధి, అంటువ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. అంగన్‌వాడి సిడిపిఒ భారతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతమని, తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లిపాల వలన ప్రయోజనాలు గర్భవతులు, బాలింతలకు సూచించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి, ఐసిడిఎస్ ప్రథమ కో ఆర్డినేటర్ ఎ వెంకట్, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి సునీత, పిహెచ్‌సి సూపర్వైజర్లు పి నారాయణరావు, కన్యాకుమారి, శారద, మహిళ శిశు సంరక్షణ కో ఆర్డినేషన్ శాంతి ప్రియ పాల్గొన్నారు.

పర్చూరు : తల్లిపాల విశిష్టత తెలియజేయాలని సీడీపీఓ సుభద్ర తెలిపారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఆమె మాట్లాడారు. గర్భవతులు, బాలింతలకు తల్లిపాల విశిష్టత వివరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ఫ్లకార్డుల ద్వారా తల్లిపాల గురించి విస్తృతంగా ప్రచారం కల్పించాలని చెప్పారు. శిశువు పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టే విధంగా తల్లులకు అవగాహన కల్పించాలని కోరారు. పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇస్తే చాలా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు అన్నపూర్ణ, దీపాదేవి, రాధ, సుజాత, పద్మావతి, శిరీష, పర్చూరు, యద్దనపూడి, మార్టూరు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ముండ్లమూరులో తల్లులను సన్మానిస్తున్న దృశ్యం



పర్చూరులో మాట్లాడుతున్న సిడిపిఒ సుభద్ర



రోటరీ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు

సిమెంటు బల్లల బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రొటేరియన్ నర్రా శ్రీలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఆమె సౌజన్యంతో వేలమూరిపాడు రోడ్డులోని శ్రీ వినాయకుని గుడి వద్ద నాలుగు సిమెంట్ బల్లలు, ఆర్చి వద్ద ఒక బల్ల, వేలమూరిపాడు సమీపంలో రెండు బల్లలు కలిపి ఆరు సిమెంట్ బల్లలు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ శ్రీలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా గుడి దగ్గరకు వచ్చే భక్తులకు, పాదచారులకు ఉపయోగపడే విధంగా బల్లలు ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయమని అభినందించారు. కార్యక్రమంలో ట్రెజరర్ మాలాది శ్రీనివాసరావు, ఎజి షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, కాకర్ల వెంకటేశ్వర్లు, అళహరి హరిప్రసాద్, గోరంట్ల లక్ష్మీనారాయణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, ఊటుకూరు రామకోటేశ్వరరావు, అంజాద్ బాషా, తమ్మన శ్రీనివాసరావు, గురు శేఖర్ పాల్గొన్నారు.




రాట్నం ఒడుకుతున్న వరికూటి లక్ష్మి

ఐలవరంలో రాట్నం ఒడికిన లక్ష్మి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో చేనేత దినోత్సవం సందర్భంగా వైసీపీ ఇన్చార్జి వరికుటి అశోక్ బాబు సతీమణి లక్ష్మి చేనేత కార్మికులతో కలిసి మాట్లాడారు. చేనేత రాట్నం ఒడికారు. చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఆనాడు డాక్టర్ వైఎస్ఆర్ అనేక పథకాలు అమలు చేవారని అన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కార్మికుల జీవన స్థితిని మెరుగుపర్చేందుకు ఏడాదికి రూ.24వేలు అందించారని తెలిపారు. చేనేత పరిరక్షణకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి ఉదయభాస్కరి, సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, మాచర్ల వీరేంద్ర, బాలకృష్ణ ఉన్నారు.



కుంగిన సిమెంట్ రోడ్డు

కుంగిన సిమెంటు రోడ్డు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు – పర్చూరు రోడ్డులోని జామియా మసీదు ఎదురు ఉన్న కో ఆపరేటివ్ బ్యాంకుకు వెళ్లే వీధిలో నిర్మించిన సిమెంట్ రోడ్డు దెబ్బతిని బాగా కుంగిపోయింది. ఈ రోడ్డుకు ఇరువైపులా మురుగు పారుదలకు అవసరమైన సైడు కాలువ నిర్మించక పోవడంతో వీధిలోని సైఫన్ వద్ద భాగం బాగా దెబ్బతిని కుంగిపోయింది. గత కొన్ని రోజుల నుంచి ఇది అలానే వదిలేశారని ఆరోపిస్తున్నారు. స్థానిక పంచాయతీ అధికారులైన సైదులు కావాలని కుంగిన రోడ్డును సరిచేయాలని ఆ వీధి ప్రజలు కోరుతున్నారు.



కళాశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ ఉషారాణి

కళాశాలలో గ్రంథాలయం ప్రారంభం

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో నూతన గ్రంథాలయాన్ని కళాశాల ప్రిన్సిపల్ మేకల ఉషారాణి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వికాసాన్ని పొందేందుకు పుస్తక పఠనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థులు విజ్ఞాన వికాసాన్ని సంపాదించుకొని మంచి ఉద్యోగాలు పొందాలని కోరారు. ఈ రోజుల్లో ఎక్కువ మంది విద్యార్థులు సెల్ ఫోన్‌లకు బానిసలు అవుతున్నారని అన్నారు. దాని ద్వారా బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గ్రంథాలయంలో కూర్చొని కొద్దిసేపు పుస్తక పఠనం చేయడం ద్వారా సెల్ ఫోన్‌లకు విరామం ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయ అధికారి కనుమూరి సంజయ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం సీతారాంరెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఇక్కడ ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల

బిపి మండల్ కమిషన్ సిఫార్సును పూర్తిస్థాయిలో అమలు చేసి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ డిమాండ్ చేశారు. మండల్ డే దినోత్సవాన్ని పట్టణంలోని విశ్వశాంతి పాఠశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. బీపీ మండల్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. 27శాతం రిజర్వేషన్ బీసీలకు కేటాయి స్తూ పేర్కొంటున్న చట్టం లోప భూయిష్టంగా ఉందన్నారు. ఇటీవల ప్రకటించిన ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్‌తో బీసీల రిజర్వే షన్‌కు గండి పడే అవకాశం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటన విడుదల చేయాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ఎస్‌పి రాజు, గోపీనాథ్, నాగుర్, రాజశేఖర్ పాల్గొన్నారు.



బిపి మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వైసిపి నేత వల్లభరెడ్డి రామకృష్ణారెడ్డికి నివాళి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వల్లభరెడ్డి రామకృష్ణారెడ్డి మృతి పట్ల పలువురు నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం వేకువ జామున గుంటూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని సందర్శించిన పలువురు నాయకులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మైనార్టీ కార్పొరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, వైసిపి నాయకులు దాసరి వెంకట్రావు తదితరులు ఉన్నారు.



వల్లభరెడ్డి రామకృష్ణారెడ్డి

ప్రగడ కోటయ్య సేవలు మరువలేనివి

మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చీరాల

చేనేతలకు ప్రజాబంధు ప్రగడ కోటయ్య చేసిన సేవలు మరువలేనివని మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చేనేత నాయకులు, మాజీ ఎంఎల్ఎ ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంజనం శ్రీనివాస రావు మాట్లాడారు. చేనేతల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి ప్రగడ కోటయ్యని అన్నారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం పాటు పడిన మహనీయులు ప్రగడ కోటయ్యని అన్నారు. కార్యక్రమంలో డి.శ యేసయ్య, యాతం మేరిబాబు,మహిళా విభాగం స్టేట్ జాయింట్ సెక్రటరీ లలిత రాజశేఖర్, గోలి జగదీశ్, తోకల అనిల్, బత్తుల అనిల్, కోడూరి ప్రసాదరెడ్డి, గొట్టిపాటి ఎబినేజర్, గోలి గిరి, గుంటూరు ప్రభాకరరావు, గోసాల అశోక్, చిలుకోటి శ్రీను, బడుగు విమలాకర్, వాసిమాళ్ళ వాసు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె : జాతీయ చేనేత దినోత్సవం ఇసుకపల్లి చేనేత సహకార సంఘం మేనేజర్ శోభన్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా చేనేత నాయకులు ప్రగడ కోటయ్య, కౌతరపు వెంకట సుబ్బారావు, కౌతరపు వీర రాఘవయ్య జాతీయ నాయకులు, చేనేత నాయకుల చిత్ర పటాలకు 17వ వార్డు కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ పూల మాల వేసి నివాళులు అర్పించారు. చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ శోభన్ బాబు మాట్లాడుతూ స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తుకు తెచ్చేలా ప్రతియేటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న చేనేత వస్త్రాల్లో 95శాతం మన దేశానివే అన్నారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని అన్నారు. చేనేతను ప్రోత్సహించేలా ఉండాలని అన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగమని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో చేనేత ప్రధాన భూమిక పోషించిందని తెలిపారు. చేనేత స్వతంత్ర సమపార్జనకు ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ఒక రోజు ఉండాలన్న ఉద్దేశంతోనే జాతీయ చేనేత దినోత్సవం ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. అనంతరం సీనియర్స్ చేనేతలకు కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘ మాజీ అధ్యక్షులు కౌతరపు వెంకట నాంచారరావు, పాలకేంద్రం సెక్రటరీ ఎ వీర శంకర్, కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, జి వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు శ్రీనివాసరావు, సుబ్బారావు, గోవిందరావు, కొర్నిపాటి శివ కోటేశ్వరి పాల్గొన్నారు.


ప్రగడకు నివాళి అర్పిస్తున్న చైర్మన్ జంజనం శ్రీనివాసరావు




రేపల్లెలో చేనేత కార్మికులను సన్మానిస్తున్న ప్రతినిధులు


మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ

బాధిత కుటుంబానికి అండగా ఉంటా : ఎంఎల్ఎ కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థి హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఎంఎల్ఎ కొండయ్య పోలీసు అధికారులను ఆదేశించారు. మండలంలోని ఈపురి పాలెం యూసుఫ్ నగర్కు చెందిన సయ్యద్ అమర్ ఆరిఫ్ మంగళవారం రాత్రి ఆదినారాయణపురంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విద్యార్థి కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ కొండయ్య బుధవారం పరామర్శించారు. స్థానిక ఏరియా వైద్య శాలకు చేరుకొని విద్యార్థి మృత దేహాన్ని పరిశీలించారు. యూసుఫ్ నగర్కు చెందిన సయ్యద్ అమర్ ఆరిఫ్ హత్య గురించి రెండో పట్టణ సీఐ సోమశేఖర్తో చర్చించారు. జరిగిన విషయంపై ఆరా తీశారు. దోషుల్ని తక్షణమే అరెస్ట్ చేసి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలను పర్య వేక్షించాలని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.


వధువులను ఆశీర్వదిస్తున్న టిడిపి నాయకులు

నూతన వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక దళితవాడలో పైయర్ల బసవయ్య, వెంకటేశ్వరమ్మ కుమార్తె వివాహానికి విచ్చేసిన తెలుగుదేశం ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందరరావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, భట్టిప్రోలు, అద్దేపల్లి చేనేత సంఘం అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, ఎస్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జంగం శాంసన్, తెలుగుదేశం మాజీ మండల కన్వీనర్ కర్ర శ్రీనివాసరావు, భట్టిప్రోలు టౌన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం బేగ్, తెలుగు యువత ఉపాధ్యక్షులు గొట్టుముక్కల లెనిన్, మంద్రు శ్రీనివాసరావు, ఎడ్ల చిట్టిబాబు పాల్గొన్నారు.

టిఎల్ఎం మెటీరియల్ ఉపయోగించాలి

ప్రజాశక్తి - అద్దంకి

పాఠశాల విద్య గుంటూరు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి లింగేశ్వరరెడ్డి పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బాలుర పాఠశాల్లో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఈ నెలలో జరగబోయే ఫార్మాటివ్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించి గ్రేడులు నమోదు చేయాలని అన్నారు. వీటి ఆధారంగా రెమిడియల్ టీచింగ్ జరగాలన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్, ట్యాబులు తరగతి గదిలో ఉపయోగిస్తూ విద్యార్థుల ఆకడమిక్ సామర్థ్యాలను పెంచాలన్నారు. తరువాత మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల్లో తరగతి గదిలో ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ లేకుండా బోధన చేయుటను గమనించి మందలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. టెక్స్ట్ బుక్స్ అన్ని అందినవా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొంత మంది బాలికల బ్యాగులు ఎక్కువ బరువు ఉండుట గమనించి అందరు బాలికలు టైమ్ టేబుల్ ప్రకారం మాత్రమే బ్యాగ్లో బుక్స్ తెచ్చుకొనున్నట్లు చూడవలసిందిగా హెచ్ఎంకి సూచనలు ఇచ్చారు. మండలంలో అన్ని పాఠశాలలో ప్రతి టీచర్ తరగతి గదిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, పార్ట్ ప్రణాళికతో బోధన జరుగునట్లు అన్ని పాఠశాలల హెచ్ఎంలకు సూచనలు ఇవ్వాలని ఎంఇఒ డి గంగాధరరావును ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్ఎం డిఎస్ పద్మావతి, కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పాఠశాల్లో తనిఖీ చేస్తున్న డైరెక్టర్ బి లింగేశ్వరరెడ్డి

‘ట్రిపుల్ ఐటీ’లో చీరాల విద్యార్థిని ఆత్మహత్య

కడప జిల్లా ఇడుపులపాయలో ఘటన

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని ఈపురుపాలెం ఇస్లాంపేటకు చెందిన జమీనా ఖురేషి (17) అనే విద్యార్థిని కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కళాశాల హాస్టల్లో బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఇస్లాంపేటలో నివాసం ఉంటున్న సయ్యద్ మక్బూల్, నసీమ దంపతుల కుమార్తె సయ్యద్ జమీన ఖురేషి గత ఏడాది ఈపురిపాలెం బాలికోన్నత పాఠశాల్లో 10వ తరగతి చదువుతూ ఉత్తమ మార్కులు సాధించడంతో కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కళాశాల్లో సీటు పొందింది. ప్రస్తుతం ఆమె అక్కడే ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.కళాశాలలో ఇతరుల సెల్ఫోన్ పోవడంతో ఆ విషయంపై కళాశాల సిబ్బంది జమీనా ఖురేషిపై ఆరోపణలు చేశారని, ఈ విషయంపై మనస్థాపానికి గురై హాస్టల్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు చెబుతున్నారు. జరిగిన ఘటనపై అక్కడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం అనంతరం ఈపురిపాలెంలోని స్వగృహంకు తీసుకువస్తున్నట్లు తెలిపారు.


జమీనా ఖురేషి (ఫైల్ ఫోటో)

జాబ్మేళాలో 42 మంది ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

స్థానిక వైవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జవహర్ విజ్ఞాన కేంద్రం, బాపట్ల మోడల్ కెరీర్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జాబ్ మేళాకు 140మంది హాజరు కాగా 42ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ మురళి తెలిపారు. రాయల్ మెరైన్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, గోదావరి ఆంధ్ర సొసైటీ లిమిటెడ్, అపెక్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్, ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్ చీరాల, హెటిరో డ్రగ్స్, డిక్సన్ కంపెనీలు పాల్గొని వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారని తెలిపారు. ఫైనల్ రౌండ్ నందు ఎంపికైన అభ్యర్థులందరికీ జాబ్ ఆఫర్ లెటర్లు అందజేసినట్లు తెలిపారు. ఎంపికైన వారందరికీ 5 రోజుల శిక్షణ ఉంటుందని తెలిపారు. తదనతరం రూ.14వేల నెలసరి వేతనం ఉంటుందని జెకెసి ఫుల్ టైం మెంటార్ ఎస్వి సుబ్బారెడ్డి తెలిపారు. విద్యార్థులు జాబ్మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచ్ రవికిరణ్మయి

దోమల నివారణకు బైటెక్స్ పిచికారీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు


మండల కేంద్రమైన భట్టిప్రోలులో దోమల నివారణకు మురుగు కాలువల్లో బైటెక్స్ మందును బుధవారం పిచికారి చేశారు. ప్రస్తుతం మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్కడక్కడ జ్వరాలు వెలుగు చూస్తుండటంతో ముందస్తు చర్యగా గ్రామంలో ఫాగింగ్ చేపట్టినట్లు సర్పంచ్ దారా రవికిరణ్మయి తెలిపారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి తొట్టెలు, కొబ్బరి చిప్పల్లో మురుగు నీరు నిలవ లేకుండా చూసుకోవాలని చెప్పారు. మురుగునీటి నిల్వ ఉంటే దోమల లార్వా పెరిగిపోయి దోమలు వృద్ధి చెంది ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తాయని అన్నారు. దీనిపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థానిక వైద్యులు డాక్టర్ డివిఎల్ పద్మజా సహకారంతో ఫాగింగ్ చేపిస్తున్నట్లు సూపర్వైజర్ ప్రసన్నకుమార్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోటా శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం సానుభూతిపరుడు ఆదిశేషు మృతి

ప్రజాశక్తి - చీరాల

స్థానిక జయంతిపేటలో నివాసం ఉంటున్న సిపిఎం సానుభూతిపరులు గోసాల ఆదిశేషు అనారోగ్య కారణంతో బుధవారం మృతి చెందారు. చిట్టి వాద, ధరివాడా రైతు సంఘం నాయకులుగా ఆయన పనిచేశారని, రైతులకు సంబంధించిన భూ సమస్యలపై అనేక పోరాటాలు చేశారని, సిపిఎం చేపట్టే కార్యక్రమంలోనూ ఆయన పాల్గొంటూ ప్రజా ఉద్యమాల్లో పనిచేశారని సిపిఎం కార్యదర్శి ఎన్ బాబూరావు పేర్కొన్నారు. తన వంతు సహకారం అందించేవారని తెలిపారు. ఆయన మృతి రైతు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు సంతాపం ప్రకటించారు. మృతదేహానికి సిపిఎం నాయకులు ఎం వసంతరావు, డి నారపరెడ్డి, బి సుబ్బారావు పలువురు ఆయన స్వగృహానికి వెళ్లి పూలదండలు వేసి నివాళులు అర్పించారు.



సిఐ శ్రీనివాసరావును సత్కరిస్తున్న నరసింహారావు

సిఐని సత్కరించిన సూరగాని

ప్రజాశక్తి - చీరాల

ఒకటవ పట్టణ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మారెడు శ్రీనివాసరావును టిడిపి నాయకులు సూరగాని నరసింహారావు మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆయనను కలిసి పూల బుకే బుధవారం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

వైద్యసేవల్లో నిర్లక్ష్యం వద్దు..

- ఆసుపత్రి నిర్వహణలో లోపాలు రానీయొద్దు
- త్వరితగతిన టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలి..
- కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-గిద్దలూరు, గిద్దలూరు రూరల్

వైద్య సేవలు అందించడంలో, ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం, లోపం ఉండకూడదని కలెక్టర్ ఎ.తమీమ్అన్సారియా వైద్యులకు, వైద్య సిబ్బందికి స్పష్టం చేశారు. కలెక్టర్ బుధవారం గిద్దలూరులో పర్యటించారు. స్థానిక ఏరియా ఆసుపత్రితో పాటు టీడ్కో గహాలు, సాంఘిక సంక్షేమ శాఖ కాలేజ్ బాయిస్ హాస్టలు, గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఎక్కువసేపు ఏరియా ఆసుపత్రిలో చిన్నపిల్లల వార్డు, ప్రసూతి, డయాలసిస్, వైద్యుల ఛాంబర్లు, తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాలలోని రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యము, వ్యర్థాల నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని వైద్యులను ఆదేశించారు.

టిడ్కో ఇళ్ళు పరిశీలించారు. కాలనీలో ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను పునరుద్ధరించి మార్చి నెలాఖరులోగా అన్నీ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత



టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న కలెక్టర్

అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ మొత్తం 1248 గృహాలు నిర్మిస్తున్నామని, వీటితో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కూడా పూర్తి చేయటానికి రూ.70.77 కోట్లు నిధులు అవసరమని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు కలెక్టరుకు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నిధులు విడుదలకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, నిర్మాణ పనులను మార్చిలోగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేలా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మరిన్ని మరుగుదొడ్లు కల్పించడంతో పాటు బట్టలు ఉతుక్కోవటానికి అవసరమైన ప్లాటుఫరాల నిర్మాణం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కలెక్టర్ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారిలోని విద్యా ప్రమాణాలను పరీక్షించారు. త్వరలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆరు నెలల నుంచి జీతాలు రాని విషయం ఆయాలు ఏఎన్ఎంలు కలెక్టర్ దష్టికి తెచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందించి పెండింగ్ జీతాలు త్వరగా వచ్చేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు.

సాంఘిక సంక్షేమ కాలేజీ బాయిస్ హాస్టల్లో విద్యార్థులను వారు చదువుతున్న కోర్సులు, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మెనూ భోజనాన్ని స్వయంగా కలెక్టర్ భోంచేసి.. సంతప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ పర్యటనలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి దుర్గాప్రసాద్,స్థానిక ఎంపీడీవో హేమలత, తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



వంటలను రుచి చూస్తున్న వడిత్యా శంకర్‌నాయక్

బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తప్పవు

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల సంక్షేమ బాలుర పాఠశాలలో ఈ నెల మూడున విద్యార్థులతో వంట పని చేయించారని మీడియాలో రావడంతో స్పందించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ అధికారులతో కలిసి బుధవారం యర్రగొండపాలెంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల సంక్షేమ బాలుర పాఠశాలను తనిఖీ చేశారు. వంట చేసిన విద్యార్థులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వంట మనుషులతో, వసతి గృహ సంక్షేమాధికారి, ప్రిన్సిపాల్‌తో విడివిడిగా మాట్లాడారు. జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను, తరగతి గదులు, మరుగుదొడ్లు, వంటశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంగా తయారు చేస్తున్న వంటలను స్వయంగా రుచి చూశారు. అనంతరం ఆయన విలేకర్ల మాట్లాడుతూ యర్రగొండపాలెంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల సంక్షేమ బాలుర పాఠశాలలో విద్యార్థులతో వంటలు చేయించిన సంఘటనను ఎస్టీ కమిషన్ సుమోటోగా స్వీకరించిందన్నారు. విద్యార్థుల చేత వంటలు చేయించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఘటనకు బాధ్యులు ఎవరైతే ఉన్నారో వారి మీద చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకుపోతుందని చెప్పారు. అనంతరం పలువురు బాధితులు వారివారి సమస్యలపై అందజేసిన అర్జీలను స్వీకరించారు. ఆయన వెంట డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, ఏటిడబ్ల్యూవో వెంకటేశ్వర్లు,, ఎంపిడివో వైవీ నాగేశ్వరప్రసాద్, తహశీల్దార్ హరిబాబు, సీడీపీవో పద్మావతి, ఎంఈవో పి ఆంజనేయులు, ఎంఈవో-2 మల్లూ నాయక్, సిఐ రాములు నాయక్, సర్పంచ్లు రామావత్ అరుణాబాయి, బి వెంకటేశ్వర్లు నాయక్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలు ప్రకాశం భవనంలో 9వ జాతీయ చేనేత దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలోఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత అవగాహన ర్యాలీని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని చేనేత వస్త్రాలను తయారు



చేనేత కార్మికులను సత్కరిస్తున్న దామచర్ల

చేస్తారన్నారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. చేనేత కార్మికులకు పెన్షన్లు, వారికి అవసరమైన నూలులో రాయితీలు ఇస్తుందన్నారు. రాష్ట్రంలోని సహకార సంఘాలను బలోపేతం చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లాలోని సహకార సంఘాలను బలోపేతం చేస్తామన్నారు. జిల్లాలోనే చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆప్కో సంస్థ ఆధ్వర్యంలో చేనేత వస్త్ర, ప్రదర్శన, అమ్మకాలను ఎమ్మెల్యే దామచర్ల సందర్శించారు. వృద్ధులు, అనుభవజ్ఞులైన చేనేత కార్మికులను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు బి. ఉదయ్‌కుమార్, చేనేత, జౌళి శాఖ అభివృద్ధి అధికారి డి.వెంకటేశ్వరరావు, సహాయ అభివృద్ధి అధికారి టి.వెంకటేశ్వర్లు, చేనేత కార్మికుల సంఘ మాజీ అధ్యక్షులు గుద్దంటి శేషుబాబు, మేడా లక్ష్మీనారాయణ, ఈతముక్కల, ఉలిచి, రాపర్ల, అమ్మనబ్రోలు తదితర ప్రాంతాల చేనేత కార్మికులు పాల్గొన్నారు.

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

- గడియార స్తంభం సెంటర్లో ముస్లిం పెద్దల ఆందోళన
- జేసీ హామీతో సద్దుమణిగిన ఆందోళన

ప్రజాశక్తి-చీరాల

నడిరోడ్డుపై విద్యార్థిని కత్తులతో అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు డిమాండ్ చేశారు. చీరాల మండలం, ఈపురుపాలెం గ్రామానికి చెందిన సయ్యద్ ఆరిఫ్ (18) అనే డిగ్రీ విద్యార్థి హత్య కేసు చీరాలలో కలకలం రేపిన సంగతి తెలిసిందే. గురువారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో ముస్లిం పెద్దలు పెద్దఎత్తున గడియార స్తంభం సెంటర్లో ఆందోళనకు దిగారు. మృతుడు తల్లిదండ్రులు సయ్యద్ ఖాదర్ అహ్మద్, సాజీదాలతో కలసి రోడ్లపై బైఠాయించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని పోలీసులు వెంటనే నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రోడ్డు మార్గంలో అడ్డుగా ఉన్న కారును సైడ్ ఇవ్వమని అడిగిన విద్యార్థులపై నేర చరిత్ర కలిగిన కొందరు యువకులు హత్యకు తెగబడ్డారని, వారిని పోలీసులు



రోడ్డుపై బైటాయించిన ముస్లిం పెద్దలు, మృతుని బంధువులు

ఇంతవరకు అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. తన కుమారుడు సయ్యద్ ఆరీఫ్‌ని హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి.. నిందితులకు కఠిన శిక్షను విధించాలని సయ్యద్ ఖాదర్అహ్మద్ ప్రభుత్వాన్ని డిమేండ్ చేశారు. రోడ్లపై బైటాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. ముస్లిం పెద్దలు, యువత పెద్ద ఎత్తున గడియారస్తంభం కూడలికి ఒక్కసారిగా చేరుకోవడంతో పోలీసులు కూడా వెంటనే అప్రమత్తమయ్యారు. బాధిత కుటుంబసభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. చీరాల ఆర్‌డిఒ సూర్యనారాయణరెడ్డి బాధితులను కలిసి వివరాలు సేకరించారు. మరో వైపు ఆందోళన చేపట్టిన బాధిత కుటుంబసభ్యులు, ముస్లిం పెద్దలను చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కష్ణమోహన్ కలిశారు. ఆందోళనకు మద్దతుగా ఆమంచి సైతం స్థానిక గడియారస్తంభం వద్ద చేపట్టిన ఆందోళనలో బైటాయించారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ చీరాలలో లా అండ్ ఆర్డర్ పూర్తి స్థాయిలో గాడి తప్పిందన్నారు. దాని ఫలితమే చీరాలలో ఎప్పుడూలేని విధంగా నెల రోజుల కాలవ్యవధిలో వరుస హత్యలు జరుగుతున్నాయన్నారు. వీటిని గాడినపెట్టాల్సిన అవసరం జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న ఆరీఫ్‌ని విచక్షణారహితంగా హత్య చేసి ఆ కుటుంబానికి అంతులేని ధ్ణుఖాన్ని మిగిల్చారన్నారు. అసలు ఈ ఘటనకు ఎవరిని కారకులుగా భావించాలి.. ఎవరిని నిందిచాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా చీరాలలో వరుస జరుగుతున్న ఘటనలపై కలెక్టర్, ఎస్పీ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలన్నారు. అనంతరం ఘటనాస్థలానికి జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు చేరుకొని ఘటనకు సంబందించిన వివరాలు తెలుసుకున్నారు. మతుని కుటుంబసభ్యులతో జేసీ మాట్లాడారు. వారి డిమాండ్‌లను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి నయం చేయడంతో పాటుగా నిందితులకు కఠినశిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో తాత్కాలికంగా ఆందోళనను విరమించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు పలువురు కౌన్సిలర్లు బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించారు.